
జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజా జ్యోతి
ప్రతిఅక్షరం - ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం 29 నవంబర్ 2024



వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు

## కట్టుదిట్టమైన ఏర్పాట్లు

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

వైద్య శాఖ పరిధిలో అవసరాల గురించి నివేదిక అందించాలి

డిసెంబర్ 6న వైద్యారోగ్య శాఖ మంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై చర్చించిన జిల్లా కలెక్టర్



## అన్నదాతలకు గుడ్‌న్యూస్

ఈ నెల 30న ఖాతాల్లోకి ఆ డబ్బులు

రుణమాఫీ కానివారి ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామన్న మంత్రి తుమ్మల

ఈ నెల 30న 'రైతు పండుగ' వేదికగా రుణమాఫీ పూర్తి చేస్తామని స్పష్టం




వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు గుడ్‌న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో రుణమాఫీ జరగని సుమారు 3 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో ఈ నెల 30న మహబూబ్?నగర్?లో జరగనున్న 'రైతు పండుగ' సందర్భంగా డబ్బులు జమ చేస్తామని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా షాద్?నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం జరగగా, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్?తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తుమ్మల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్ సులోచనతో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు.

## డ్రగ్స్ నియంత్రణకై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ప్రతి మండల పరిధిలో వారానికి రెండు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ

సామాజిక మాధ్యమాల ద్వారా డ్రగ్స్ వాడకం నివారణపై ప్రచారం చేయాలి

డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలి

డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



## ఆర్ఎంపి ఆసుపత్రి సీజ్

జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో గల అజెయ్ ఆర్.ఎం.పి. ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ (6) బెడ్స్ ను ఏర్పాటు చేసి ఇష్టానుసారంగా వైద్యం చేస్తూ ఉండటం,వచ్చి రాని వైద్యాన్ని అందించటం జరుగుతుంది అని గమనించి ఆర్.ఎం.పి. ని మందలించి అట్టి ఆసుపత్రి సీజ్ చేయటం జరిగింది. పక్కనే ఉన్న మెడికల్ షాప్ నందు మందులను పరిశీలించి, ఫ్రీజ్ లో ఉన్న వాటిని చూసి మెడికల్ షాప్ ఈ విదంగానేనా నడిపేది ఇష్టం వచ్చినట్లు అర్హులైన డాక్టర్ పర్మిషన్ లేకుండా మందుల అమ్మితే డ్రగ్ ఇన్స్పెక్టర్ ద్వారా ముయిస్తానని హెచ్చరించారు.



## దోపిడీ దొంగలకు,తెలంగాణ వ్యతిరేకులకు బిఆర్ఎస్ పెద్ద పీట

**లక్షల కోట్లు కేటీఆర్ దండుపాళ్యం ముఠా దోచుకుంది**

**టిపిసిసి జనరల్ సెక్రటరీ పున్న కైలాష్ నేత**

**హైదరాబాద్ :** దోపిడీ దొంగలకు,తెలంగాణ వ్యతిరేకులకు బిఆర్ఎస్ పెద్ద పీట వేసిందని,లక్షల కోట్లు కేటీఆర్ దండుపాళ్యం ముఠా దోచుకుందని టిపిసిసి జనరల్ సెక్రటరీ పున్న కైలాష్ నేత ఆరోపించారు. గురువారం గాంధి భవన్ లలోమీడియా సమావేశం లో మాట్లాడుతూ కేటీఆర్ నాయకత్వంలోనేడు సురభి నాటక మండలి వేసే నాటకాలు వేస్తున్నారని విమర్శహించారు.మీ పదేళ్ల పాలన.. ఏడాది రేవంత్ రెడ్డి ప్రజా పాలన మీద చేసిన సంక్షేమ అభివృద్ధి మీద చర్చ చేయండని సవాలక్ విసిరారు.పదేళ్లలో ఎక్కడ నిరసన తెలిపిన అక్రమంగా అరెస్టు చేశారు.కోళ్ళ షెడ్లల్లో పాఠశాలలు నడిపారు.కానీ రేవంత్ రెడ్డి 21100 కోట్ల బడ్జెట్ ను విద్యకు కేటాయించించారన్నారు.రెసిడెన్షియల్ పాఠశాలలకు శంకుస్థాపనలు చేసుకున్నాం.దోపిడీ దొంగలకు,తెలంగాణ వ్యతిరేకులకు పెద్ద పీట వేసింది మీరు.లక్షల కోట్లు కేటీఆర్ దండుపాళ్యం ముఠా దోచుకుంది మేరు అని అన్నారు..రైతుల సంక్షేమం కోసం పాలన కొనసాగుతుంది.తెలంగాణ మహిళలు బస్సుల్లో ప్రయాణించే 3వేల కోట్లు అదా చేసుకున్నారు.నిన్న రాత్రి పది గంటలకు కేటీఆర్ ఇంట్లో విద్యార్థి నాయకులతో సమావేశం అయ్యి.. ప్రభుత్వం కి చెడ్డ పేరు తేవాలని కుట్ర చేసింది నిజం కదా.పదేళ్లు ప్రజాస్వామ్యంలో ఉండి.. నీచ రాజకీయాలకు వ్యూహరచన చేస్తున్నారు.హింస జరిగి పోలీస్ లాఠీ ఛార్జ్ జరగాలని చూస్తున్నారు.కేటీఆర్ కి ధైర్యం ఉంటే.. కలెక్టరేట్ల ముట్టడి నువ్వు చెయ్.విద్యార్థి నాయకులను ఉసిగొల్పడం కాదు.ప్రభుత్వ టర్మ్ లోపు తప్పక 2 లక్షల ఉద్యోగాలు ఇస్తాం.జైలు నుంచి కవిత విడుదల కోసం అమిత్ షా కు కప్పం కట్టారని ఆరోపించారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

**ఎస్పీ అఖిల్ మహాజన్**

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** గురువారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయం నందు గల మినీ కాన్ఫరెన్స్ హాలులో సిరిసిల్ల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశాన్ని ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడే విధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయకుండా పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని, పెండింగులో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ బాధితులకు న్యాయం చేకూరేలా పనిచేయాలని తెలిపారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు జారిచేసిన నాన్ బెయిలబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులపై అమలుపరచడానికి అధికారులు అందరూ కృషి చేయాలని సూచించారు. ప్రతి పోలీస్ పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారి పట్ల కఠినంగా వ్యవహ రిస్తూ చర్యలు తీసుకోవాలని, నిషేధిత గంజాయి, పీడీఎస్ బియ్యం అక్రమరవాణా,జూదం లాంటి కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా గంజాయి రవాణా చేసే వ్యక్తులతో పాటు గంజాయిని సేవించే వారిని గుర్తించి కేసులు నమోదు చేసి కఠినచర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి బ్లాక్ స్పాట్స్, వాటి నివారణకై సంబంధిత అధికారులతో సమన్వయం పాటిస్తూ ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. ట్రాఫిక్ నియమాలను పాటించకుండా మద్యం సేవించి వాహనాలను నడుపుతూ, ర్యాష్ డ్రైవింగ్ చేస్తూ రోడ్డు ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరంగా కేసులు నమోదు చేయాలని సూచించారు.

## అన్నదాతలకు గుడ్‌న్యూస్

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నదాతలకు గుడ్‌న్యూస్ చెప్పారు. రాష్ట్రంలో వివిధ కారణాలతో రుణమాఫీ జరగని సుమారు 3 లక్షల మందికి పైగా రైతుల ఖాతాల్లో ఈ నెల 30న మహబూబ్?నగర్?లో జరగనున్న 'రైతు పండుగ' సందర్భంగా డబ్బులు జమ చేస్తామని ప్రకటించారు. రంగారెడ్డి జిల్లా షాద్?నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం బుధవారం జరగగా, స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్?తో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తుమ్మల ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్ సులోచనతో పాటు డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి తుమ్మల మాట్లాడారు. ధనిక రాష్ట్రమైన తెలంగాణను బీఆర్?ఎస్ పార్టీ అప్పుల పాలు చేసిందని విమర్శించారు. ఇంత అప్పుల్లో ఉన్నా, రూ.47 వేల కోట్లు వ్యవసాయ రంగానికి కేటాయించామని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఇప్పటికే 22 లక్షల మందికి రూ.18 వేల కోట్ల రుణమాఫీ చేశామని, తెల్లరేషన్ కార్డు లేకపోవడం, వివిధ టెక్నికల్ సమస్యలతో ఆగిపోయిన సుమారు 3 లక్షల మంది రైతులకు మహబూబ్?నగర్?లో ఈ నెల 30న జరగబోయే రైతు పండగ రోజు రుణమాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల సంక్షేమంపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.47 వేల కోట్లు కేటాయించాం. అందులో నుంచి రూ.18 వేల కోట్లు వెచ్చించి ఇప్పటికే పలువురికి రుణమాఫీ చేశాం. రేషన్? కార్డు లేకపోవడం, ఇతర సాంకేతిక కారణాలతో సుమారు 3 లక్షల మందికి రుణమాఫీ జరగలేదని మా దృష్టికి వచ్చింది. వారందరికీ ఈ నెల 30న రుణమాఫీ డబ్బులు జమ చేస్తాం. – మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రంగారెడ్డి జిల్లాకు ఇరిగేషన్ కల్పిస్తామని మంత్రి పేర్కొన్నారు. మహబూబ్?నగర్, రంగారెడ్డి జిల్లాలకు ఎలాంటి ప్రాజెక్ట్ అయినా ఎక్కువే కేటాయిస్తామన్నారు. రైతును రాజును చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుందని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తామన్నారు. రంగారెడ్డి జిల్లా ప్రాంతంలో ఒక అతి పెద్ద మార్కెట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. అలాగే నూతనంగా కొందుర్గు మండలానికి మార్కెట్ కమిటీ ఏర్పాటు చేస్తామని, ఆర్?ఆర్?ఆర్? (రీజినల్ రింగ్ రోడ్) వస్తే షాద్?నగర్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని స్పష్టం చేశారు.


# రైతు పండగకు రైతులను తరలించాలి

**గద్వాల జోగులాంబ :** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా ఈనెల 30వ తేదీన మహబూబ్ నగర్ జిల్లాలో నిర్వహించే రైతు పండగ, రైతు అవగాహన కార్యక్రమాలకు జిల్లా నుండి పెద్ద ఎత్తున రైతులను తరలించేందుకు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మహబూబ్ నగర్ జిల్లాలో ఈనెల 29, 30 తేదీలలో రైతు అవగాహన, రైతు పండుగ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని, ఇందులో వ్యవసాయ, వ్యవసాయ ఆధారిత రంగాలకు సంబంధించి వ్యవసాయ రంగంలో వస్తున్న ఆవిష్కరణలు, యాంత్రికరణ, విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు అన్నింటిపై రైతులకు శిక్షణతో పాటు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. అవగాహన కల్పించేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, సైంటిస్టులు, వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరై రైతులకు అవగాహన కల్పిస్తారన్నారు. ఇందుకు గాను జిల్లాలోని అన్ని మండలాల్లో గల రైతు క్లస్టర్ల నుండి రైతులను తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎంపీడీవోలు, వ్యవసాయ అధికారులు, ఏపిఎం లు తమతమ మండలాలలోని క్లస్టర్ల




వారిగా రైతుల జాబితాను సిద్ధం చేసి సకాలంలో కార్యక్రమానికి చేరుకునే విధంగా వాహనాలను ఏర్పాటు చేయాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా త్రాగునీరు, భోజన సదుపాయాలను కల్పిస్తూ సురక్షితంగా సభకు తరలించాలని అన్నారు. రైతులను తరలించేందుకు ఆర్టీసీ విభాగం వారు అవసరమైన బస్సులను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, భూసేకరణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, మండల స్థాయి వ్యవసాయ అధికారులు, ఏపీఎం లు తదితరులు పాల్గొన్నారు.


# ఆర్ఎంపి ఆసుపత్రిని సీజ్ చేసిన వైద్య ఆరోగ్యశాఖ అధికారి





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గురువారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి స్థానిక కొత్త బస్టాండ్ సమీపంలో గల అజెయ్ ఆర్.ఎం.పి. ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసి, అక్కడ (6) బెడ్స్ ను ఏర్పాటు చేసి ఇష్టానుసారంగా వైద్యం చేస్తూ ఉండటం,వచ్చి రాని వైద్యాన్ని అందించటం జరుగుతుంది అని గమనించి ఆర్.ఎం.పి. ని మందలించి అట్టి ఆసుపత్రి సీజ్ చేయటం జరిగింది. పక్కనే ఉన్న మెడికల్ షాప్ నందు మందులను పరిశీలించి, ఫ్రీజ్ లో ఉన్న వాటిని చూసి మెడికల్ షాప్ ఈ విదంగానేనా నడిపేది ఇష్టం వచ్చినట్లు అర్హులైన డాక్టర్ పర్మిషన్ లేకుండా మందుల అమ్మితే డ్రగ్ ఇన్స్పెక్టర్ ద్వారా ముయిస్తానని హెచ్చరించారు. తదనంతరం ప్రక్కనే ఉన్న ఆర్జెఆర్ హెర్బల్ క్లినిక్ తనిఖీ చేసి రోగులతో మాట్లాడి హొమియో వైద్యమే చేయాలని, ఆలోపతిక్ వైద్యం అందిస్తే చర్యలుంటాయని హెచ్చరించారు డబ్బు కోసం ఇష్టా రీతిని పరీక్షలు, మందులు, చికిత్సలు చేయరాదని, మానవతా దృక్పధంతో వైద్య సేవలందించి నిరుపేదలను కాపడాలని అన్నారు. తరువాత మయూరి ఆసుపత్రి లో అభార్షన్లు జరుగుతున్నాయానే కంప్లైంట్ మీద తనిఖీ లు చేశారు. ఆపరేషన్ థియేటర్,ల్యాబ్, మందుల షాప్ లను తనిఖీ జరపారు. పి.జి. చెయ్యకుండానే బోర్డు ఎలా పెడతారని హెచ్చరించారు. సంజాయాషి కొరకు ఆదేశించారు, రిజిస్టర్లను పరిశీలించి నియమ నిబంధనలు పాటించకపోతే ఇష్టా రీతిన అభార్షన్లు జరిపినట్లు ఈ సారి కంప్లైంట్ వస్తే ఆసుపత్రిని మూసి



వేస్తానని హెచ్చరించారు జిల్లాలో గల ప్రైవేట్ ఆసుపత్రులు నియమ నిబంధనలు పాటిస్తూ నడపాలని, అనవసర టెస్టులు, ఇబ్బడి ముబ్బడిగా మందులు, చికిత్సలు అందిస్తున్నారని ప్రజల నుండి కంప్లైంట్స్ వసున్నాయని ఈ తీరు మారాలని, పేద ప్రజలకు వైద్యాన్ని అమ్మి సొమ్ము చేసుకోవద్దని, మానవతా దృక్పధంతో సేవలు అందించాలని, ధనార్జనే ధ్యేయంగా ప్రైవేట్ ఆసుపత్రులు నడపటం మంచిది కాదని, మంచి సేవలు అందించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో సహకరించాలని చెప్పారు ఈ కార్యక్రమంలో డీప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ ,డాక్టర్ సైదులు, పి ఓ (CHI) డాక్టర్ చందునాయక్, పి ఓ (NCD) డాక్టర్ రామారావు, DEMO డి ఈ ఎం ఓ సాంబశివరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుల ఖాతాల్లోకి బోనస్ ఆనందం వ్యక్తం చేస్తున్న రైతన్నలు

**- కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు**

**కల్లూరు నవంబర్ 28(ప్రజా జ్యోతి):**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలందరికీ సన్నరకం బియ్యం అందించాలనే సదుద్దేశంతో రైతులు సన్నరకం వడ్లను పండించేందుకు ప్రోత్సాహంగా క్వింటాకు 500 రూ.లు బోనస్ ఇస్తానని చెప్పడం, ఇచ్చిన మాట ప్రకారం రైతుల ఖాతాల్లో మూడు రోజుల్లోనే బోనస్ జమ చేయడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారని మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఏనుగు సత్యంబాబు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటి వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్లర్ల చుట్టూ రైతులు తిరిగారని ఇప్పుడు రైతుల దగ్గరికే వ్యాపారులు వచ్చే పరిస్థితి నెలకొన్నదని అన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వడ్లు అమ్మిన రైతులకు ప్రభుత్వం రూ.500కు బోనస్ ఇస్తుండడంతో మిల్లర్లు, వ్యాపారులు అంతకుమించి రేటు పెట్టేందుకు ముందుకొస్తున్నారని అన్నారు.గతంలో తేమశాతాన్ని అడ్డం పెట్టుకొని మద్దతు ధరకు తక్కువగా కొనుగోలు చేసి మిల్లర్లు రైతులను ఇబ్బంది పెట్టారని అన్నారు.దళారీ వ్యవస్థను నిర్మూలించేందుకు బోనస్ పొందే విధంగా కృషి చేయవలసిన బిఆర్ఎస్ నాయకులు రైతులను తప్పు త్రోవ పట్టించారని అన్నారు. ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ధాన్యం విక్రయించకుండా తొందరపాటుతో దళారుల చేతుల్లో మోసపోయి పండించిన పంటను తక్కువ ధరకే అమ్ముకున్నందుకు రైతన్నలు బాధపడుతున్నారని అన్నారు.కానీ ప్రభుత్వాన్ని నమ్ముకుని సొసైటీలకు సన్నరకం వడ్లను విక్రయించిన రైతు ఖాతాల్లో మండలంలో ఇప్పటికే 10 కోట్లకు పైగా డబ్బులు జమకావటంతో ధాన్యం అమ్మిన రైతులు ఆనందంగా ఉన్నారని అన్నారు. దళారులు క్వింటాకు సుమారు 1600 రూపాయలకే కొంటే ప్రభుత్వం మద్దతు ధర 2320 రూపాయలు బోనస్ 500 రూపాయలు కలిపి క్వింటాకు 2820 రూపాయలు జమ చేయడం జరుగుతుందని అన్నారు.

**గిట్టుబాటు ధర,బోనస్ కంటే రైతులకు ఇంకేమి కావాలి**
**కాంగ్రెస్ సీనియర్ నాయకులు,రైతు దేవరపల్లి వెంకటేశ్వరరావు**



రేవంత్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారమే ఆన్ లైన్ చేసిన మూడు రోజుల్లో గిట్టుబాటు ధర,మరో 2,3 రోజుల్లో బోనస్ ఇస్తుండడంతో రైతులకు ఆనందమే కదా..!.నాకు బోనస్సే 5 ఎకరాలకు 132 క్వింటాల 80 కేజీలకు గాను 66,400 రూ.లు వచ్చాయి.రైతులు పక్షాన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం.

**యాసంగి పంటకు పెట్టుబడిగా బోనస్ ఉపయోగపడుతున్నాయి**
**మట్టూరి స్టాలిన్**



రైతు గతంలో ధాన్యం విక్రయిస్తే సకాలంలో డబ్బులు జమ అయ్యేవికాదని,కానీ కాంగ్రెస్ ప్రభుత్వం నా ఖాతాలో రెండు,మూడు రోజుల్లోనే గిట్టుబాటు ధర 12 ఎకరాలకి 6, 91,360 రూపాయలు,బోనస్ 298 క్వింటాలకు 1,49,000 బోనస్ జమ చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం యాసంగి పంటకు పెట్టుబడి సహాయంగా ఉపయోగపడుతున్నాయి.

# సంఘ సంస్కర్తకు ఘన నివాళి ఎంఎల్ఏ మట్టా

**-ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు.**




**సత్తుపల్లి నవంబర్28 ప్రజా జ్యోతి.**

గొప్ప సామాజిక, విప్లవకారుడు, సంఘసంస్కర్త,మహాత్మా జ్యోతిరావు పూలే 134 వర్ధంతి వేడుకల ను పట్టడంలో,సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో ఘనంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి,ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అంటరానితనం,కుల వ్యవస్థ, నిర్మూలన, కులాలకు సమాన హక్కులు, పై పోరాటం చేసి హక్కులు కల్పించారని అన్నారు. సత్యశోధక్ సమాజ్ సొసైటీని ఏర్పాటు చేసి అన్ని హక్కులు ఉండేవిధంగా ఏర్పాటు చేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పనిచేశారని,అతని భార్య సావిత్రిబాయి పూలే భారతదేశంలో మహిళలు కు విద్య ఉండాలి అని, ప్రత్యేకంగా మహిళల కోసం 1848 పాఠశాలను ఆనాడే ఏర్పాటు చేశారు. ఇలాంటి ఘనమైన వ్యక్తికి నివాళులర్పించడం నా అదృష్టం అన్నారు. నేటి సమాజంలో కూడా ఆయనను ఆదర్శంగా తీసుకొని,ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు గాదె చెన్నారావు, తోట సుజలా రాణి, కమల్ పాషా, డిఎన్ చారి,గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు, రఫీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన దీక్ష దివస్ - మాజీ ఎంపీ నామ

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**



మలి దశ తెలంగాణ ఉద్యమంలో 29 నవంబర్, 2009 తెలంగాణ చరిత్రలో లిఖించదగిన రోజని బిఆర్ఎస్ మాజీ లోక్సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు అన్నారు. ఆ రోజున ఉద్యమ నేతగా కేసిఆర్ చేపట్టిన "దీక్ష దివస్" ఉద్యమాన్ని మలుపు తిప్పిందన్నారు. రాష్ట్ర సాధన ధ్యేయంతో ఆమరణ నిరాహార దీక్షకు దిగిన కేసిఆర్, "తెలంగాణ వచ్చుడో కెసిఆర్ సచ్చుడో" అంటూ నినాదంతో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన ఘనత వారిదన్నారు. తెలంగాణ ప్రజల్ని ఐక్యం చేసి ఏకతాటి మీదకు తీసుకువచ్చిన తెలంగాణ ఉద్యమ సారథి కెసిఆర్, రాష్ట్ర ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టి నేటితో ఉద్యమ విజయానికి పదిహేనేండ్లు పూర్తయిందన్నారు. మహాత్మ గాంధీ స్ఫూర్తితో గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజలను కదిలించి, ఢిల్లీ మెడలు వంచి తెలంగాణ సాధించిన కెసిఆర్ను ఆయన కొనియాడారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కొరకు నాడు తెలంగాణ విద్యార్థి లోకం, ఉద్యమకారులు, ఉద్యోగులు, అమరులు నిరంతరం తమ వాణి వినిపించారన్నారు. 15వ లోక్సభలో తెలంగాణ బిల్లు ప్రవేశపెట్టినపుడు, తాను ఎంపీగా ఉండి తెలంగాణ బిడ్డగా తొలి ఓటు వేసానన్నారు. దీక్ష దివస్ సందర్భంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు జరిగే కార్యక్రమాల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఉద్యమ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

# చెకుముకి టాలెంట్ టెస్ట్ లో జిల్లా ప్రథమ స్థానం సాధించిన మధిర టీవీఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు



మధిర ఆర్సి ప్రజా జ్యోతి

గురువారం ఖమ్మంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నయాబజార్ నందు జరిగిన చెకుముకి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ పోటీలలో మధిర పట్టణంలోని టీవీఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా ప్రథమ స్థానం సాధించి డిసెంబర్ 14,15,16 తేదీలలో ఆదిలాబాద్ లో రాష్ట్రస్థాయిలో జరగనున్న పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంఈఓ వై ప్రభాకర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో చక్కని ప్రతిభ చూపిన చిన్నారులు సిహెచ్ సాయి గౌతమ్, షేక్ రిహాన్, షేక్ మహమూద్ లను ప్రత్యేకంగా అభినందిస్తూ వీరిని తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఆదిలాబాద్ లో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో కూడా చక్కగా రాణించి ప్రథమ స్థానం రావాలని కోరుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతు సంబరాలు.

-సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఏ.ఎం.సీ చైర్మన్...దోమ.




సత్తుపల్లి నవంబర్28 ప్రజా జ్యోతి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సరిగ్గా,ఏడాది లోపే రైతులకు 2లక్షలు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి కే దక్కిందని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు అన్నారు. గురువారం వ్యవసాయ కార్యాలయంలో ఆయన సీఎం రేవంత్ రెడ్డికి, పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత చరిత్ర కాలంలో ఏ పార్టీ కూడా సంవత్సరంలోపు 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత ఒక తెలంగాణ రాష్ట్రం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమైంది అని, మాట ఇచ్చిన ప్రకారం సన్నధాన్యానికి రు..500 రూపాయలు బోనస్ అందజేసిన సందర్భంగా, రైతు సంబరాలను కార్యాలయంలో ఘనంగా ఏర్పాటు చేసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వము అని, రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని,అలాంటి రైతునే అభివృద్ధి చేయడం కాంగ్రెస్ తోనే సాధ్యమవుతుందని, ఈరోజు,రేపు,ఎల్లుండి జరిగే మహబూబాబాద్ లో రైతు సంబరాలు జరుగుతున్నాయి,కాబట్టి రైతులు ఆ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది రాకుండా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ,దాన్ని కొనుగోలు కేంద్రాలు నిత్యం పరిశీలిస్తూ, రైతును అభివృద్ధి చేసేందుకే నేనున్నానని, రైతులకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, రైతులు ఇలాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మట్టా చెన్నారావు,సెక్రటరీ సత్యనారాయణ,ఖాదర్ భాష,ముత్యాలరావు, సీత కౌసల్య ,శ్రీను,చెన్నయ్య, విజయ్ లతో పాటు రైతులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణకై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-ప్రతి మండల పరిధిలో వారానికి రెండు విద్యా సంస్థల్లో అవగాహన కార్యక్రమాల నిర్వహణ
-సామాజిక మాధ్యమాల ద్వారా డ్రగ్స్ వాడకం నివారణపై ప్రచారం చేయాలి
-డి-అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలం ఎంపిక చేయాలి
-డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లాలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణ ప్రాధాన్యత అంశంగా అధికారులు పని చేయాలని, ఈ దిశగా అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో మాదక ద్రవ్యాలు, డ్రగ్స్ నియంత్రణపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే 3 నెలల పాటు డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ, వీటి వల్ల కలిగే దుష్పరిణామాలపై విస్తృత ప్రచారం నిర్వహించుటకు ప్రాధాన్యతనిస్తూ కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ప్రతి మండలంలో బృందాలు ఏర్పాటు చేస్తూ, వారానికి 2 విద్యా సంస్థలను సందర్శిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలపై సామాజిక మాధ్యమాలను వినియోగించుకుంటూ క్యాంపెయిన్ చేపట్టాలని అన్నారు. డ్రగ్స్ వాడకం మనిషిపై ఎలాంటి ప్రభావం చూపుతుందో తెలిపే వీడియోలను గ్రామ వాట్సాప్ గ్రూప్ లలో ప్రచారం చేయాలని అన్నారు. మనకు అందుబాటులో ఉన్న స్పీకర్లను గుర్తించి డ్రగ్స్ వల్ల ఆరోగ్యానికి, కుటుంబానికి , ఆర్థికంగా కలిగే నష్టాలను వివరించే విధంగా అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సోమవారం నాటికి అవగాహన కార్యక్రమాల్లో ఏం మాట్లాడాలో నిపుణులతో మాట్లాడి ఫైనల్ చేయాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. జిల్లాలోని డిగ్రీ, జూనియర్ కళాశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, ఉన్నత పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అన్నారు. డి- అడిక్షన్ సెంటర్ ఏర్పాటుకు అనువైన భవనం గుర్తించాలని, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ అలవాటు ఉన్న వారిని అక్కడ చేర్పించి వారికి అవసరమైన చికిత్స అందించేందుకు ఏర్పాటు చేసి దాని నిర్వహణ బాధ్యతలను స్వచ్ఛంద సంస్థలకు అప్పగించేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. డ్రగ్స్ కు బానిసలు అయిన యువకులు, పిల్లలపై కేసులు నమోదు కాకుండా వారి భవిష్యత్తు దృష్ట్యా అవసరమైన కౌన్సిలింగ్ చేసి డి అడిక్షన్ సెంటర్ ద్వారా డ్రగ్స్ వాడకం బానిసత్వం పోయేలా చర్యలు తీసుకోవాలని, డి అడిక్షన్ కేంద్రంలో చేరే వ్యక్తుల వివరాలు బయట ఎక్కడ తెలియకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ప్రతి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్పోకెన్ ఇంగ్లీష్ కు అరగంట, క్రీడలు ఆడేందుకు అరగంట షెడ్యూల్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. సమీక్ష లో అదనపు కలెక్టర్, మాట్లాడుతూ, ప్రతి మండలంలో డ్రగ్స్ నియంత్రణ కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టేందుకు ప్రణాళికలు తయారు చేస్తున్నామని, డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ అందిస్తామని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి సోమశేఖర శర్మ, డి.డబ్ల్యు.ఓ. రాంగోపాల్ రెడ్డి, మధిర షేర్ ఎన్.జి.ఓ. డైరెక్టర్ జి. గోపాల్ రెడ్డి, కౌన్సిలర్ లు గోపాల్ స్వామి, ఎం. హనుమంతరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
-వైద్య శాఖ పరిధిలో అవసరాల గురించి నివేదిక అందించాలి
-డిసెంబర్ 6న వైద్యారోగ్య శాఖ మంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లపై చర్చించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

డిసెంబర్ 6న జిల్లాకు రానున్న వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పర్యటనకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

గురువారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో డిసెంబర్ 6న జిల్లాలో జరిగే వైద్యారోగ్య శాఖ మంత్రి పర్యటనకు సంబంధించి చేయాల్సిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,డిసెంబర్ 6న ఉదయం 10-30 గంటల వరకు వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి ఖమ్మం జిల్లాకు చేరుకొని జిల్లా ఆసుపత్రి , మాతా శిశు సంరక్షణ కేంద్రం సందర్శిస్తారని అన్నారు. ఆస్పత్రి పరిసరాల్లో పారిశుధ్య పనులు, ఆసుపత్రిలో సైన్ బోర్డుల ఏర్పాటు పూర్తి చేయాలని అన్నారు. అనంతరం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వైద్యారోగ్య శాఖ పని తీరుపై సుదీర్ఘ సమీక్ష ఉంటుందని, ఈ సమావేశానికి వైద్యాధికారులు, సిబ్బంది హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వైద్యారోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. వైద్యశాఖ పరిధిలో జిల్లాకు ఉన్న అవసరాల గురించి ప్రతిపాదనలు రేపటి వరకు సిద్ధం చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. వైద్య శాఖ పని తీరు, మన దగ్గర ఉన్న వైద్య ఆరోగ్య వ్యవస్థ, రోగులకు అందుతున్న సేవలను వివరిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తయారు చేయాలని అన్నారు. జిల్లాలో సీనియర్ సిటిజెన్ల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవలు, అమలు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల వివరాలను వివరించాలని అన్నారు. వైద్యాధికారులు, వివిధ విభాగాల సిబ్బందితో మంత్రి ఇంటరాక్ట్ అవుతారని కలెక్టర్ తెలిపారు. సమీక్ష తర్వాత భోజన విరామం అనంతరం మంత్రి వైద్య కళాశాల నిర్మాణ స్థలం వద్దకు వెళ్లడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చలికాలం జాగ్రత్త

**-కల్లూరు ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ నవ్య కాంత్**
**- రాష్ట్రంలో కనిష్టస్థాయికి ఉష్ణోగ్రతలు**
**-పెరుగుతున్న జలుబు, దగ్గు,జ్వరం,గొంతునొప్పి బాధితులు**
**-ఆసుపత్రులకు వరుస కడుతున్న న్యుమోనియా,ఆస్తమా,గుండెజబ్బు రోగులు.**
**-ముందు జాగ్రత్తలు పాటించాలని వైద్య నిపుణుల సూచనలు**

**కల్లూరు నవంబర్ 28(ప్రజా జ్యోతి):**

రాష్ట్రంలో చలి క్రమంగా పెరుగుతోంది.జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.రానున్న రోజుల్లో ఇంకా తగ్గే అవకాశం ఉన్నట్టు వాతావరణ శాఖ చెబుతోంది.వాతావరణంలో మార్పులు.చలి తీవ్రత వల్ల రాష్ట్రంలో మళ్లీ జ్వరాల తీవ్రత పెరిగింది.జలుబు,దగ్గు జ్వరాలు, సీజనల్ ఇన్ఫ్లుయెంజా కేసులతో బాధితులు ఆసుపత్రులకు క్యూ కడుతున్నారు.గత వారం పది రోజులుగా ఎక్కడ చూసినా దగ్గు,జలుబు,తుమ్ములు,ఫ్లూ సమస్యలతో బాధపడుతున్నవారే ఎక్కువగా కనిపిస్తున్నారు. రాష్ట్రంలో క్రమంగా చలి పెరుగుతుంటే,మరోవైపు జ్వరాలు దడపుట్టిస్తున్నాయి.అయితే రాష్ట్రంలో డెంగీ,మలేరియా, చికున్‌గున్యా కేసులు తగ్గుముఖం పడుతుండగా,చల్లటి వాతావరణంతో జలుబు,దగ్గు, గొంతునొప్పి,ఫ్లూ జ్వరం,ఆయాసం, కేసులు పెరుగుతున్నాయి.ఆస్తమా,సీవోపీడీ (క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డీసీజ్), అలర్జీ,న్యుమోనియా తదితర శ్వాసకోశ వ్యాధుల ముప్పు పొంచి ఉంది.శ్వాసకోశ వ్యాధులతో రోగనిరోధక శక్తి తక్కువగా ఉన్న వారిపై వైరస్ త్వరగా దాడి చేస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.చిన్నారులపై చలి తీవ్ర ప్రభావం చూపిస్తుందని చిన్న పిల్లల వైద్యులు తెలిపారు.

**-అప్రమత్తంగా ఉండాలంటున్న వైద్యులు**

వాతావరణ మార్పులతో చల్లటి గాలులకు శరీరం తెల్లగా పొడిబారినట్లు మారిపోతోంది. పెదవులు పగిలిపోయి,ముఖం కాంతి హీనంగా మారుతోంది. అరికాళ్లు పగుళ్లు ఏర్పడుతున్నాయి.శరీరంలో తేమ శాతం తగ్గడంతో చర్మ రక్షణ శక్తి తగ్గి దురదలు వస్తాయంటున్నారు. ముఖంపై పొడిబారిపోవడం వల్ల పగుళ్లు వస్తాయని వైద్యులు వివరించారు.చేతులపై పగుళ్ళు మాదిరిగా తెల్లటి గీతలు వస్తాయంటున్నారు.ఈ తరహా సమస్యలు మధుమేహం రోగులకు వస్తే ఇబ్బందులుంటాయని, ఇన్‌ఫెక్షన్ పెరుగుతుందని పేర్కొంటున్నారు.వాతావరణం మార్పుతో వైరస్ శక్తివంతం కావడంతో ప్రజలపై దాడి చేస్తోంది. దీంతో దగ్గు,ఆయాసం,గాలి పీల్చుకోవడం వంటి సమస్యలతో బాధపడే వారి సంఖ్య బాగా పెరిగింది.ఐదారు రోజుల్లో తగ్గే జబ్బు,అలర్జీలు ప్రస్తుతం వారం నుంచి రెండు వారాలు ఉంటున్నాయని వైద్యులు తెలిపారు.న్యుమోనియా,అస్తమా వంటి జబ్బులు కూడా పెరిగాయంటున్నారు.



**అస్తమా ఉంటే అవస్థే**

అస్తమా,న్యుమోనియా,సిఒపిడి, గుండె వ్యాధులతో బాధపడే వారికి చలికాలం కష్టమేనని వైద్యులు అంటున్నారు.చల్లటి ప్రదేశంలో తిరిగినా,చల్లటి ఆహారం తీసుకున్నా,ఎసి గదుల్లో ఉన్నా అస్తమా సమస్య పెరుగుతుంది. చలికాలంలో దగ్గు,జలుబు వంటి సమస్యలు వస్తే అస్తమా, న్యుమోనియా రోగులకు మరింత అసౌకర్యంగా ఉంటుందని హెచ్చరిస్తున్నారు.అస్తమా, న్యుమోనియాతో బాధపడేవారు మందులు వాడకపోతే సమస్య తీవ్రంగా మారే అవకాశం ఉందని వైద్యులు చెపుతున్నారు.

**గుండె జబ్బు బాధితులు జాగ్రత్తగా ఉండాలి**

చలికాలంలో గుండె జబ్బులు ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు.బ్లాక్స్, కొలెస్ట్రాల్ ఉన్న వారిలో రక్తనాళాల్లో పగుళ్లు ఏర్పడే అవకాశం ఉండడంతో గుండె వైఫల్యం చెందే ముప్పు ఉంటుంది. అధిక బరువు,అస్తమా,గుండె జబ్బులున్న వారు వాకింగ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు.గుండె, ఊపిరితిత్తులు,కిడ్నీ బాధితులు అప్రమత్తంగా ఉండాలని, మధుమేహ రోగులు చల్లటి ప్రదేశంలో పడుకోవద్దని, పొగమంచు బారిన పడకుండా ఉండడానికి మాస్కులు ధరించాలని,గోరు వెచ్చటి నీటితో స్నానం చేయాలని,చలిగాలి ఉన్న సమయంలో పిల్లలు,వృద్ధులు బయట తిరగొద్దని పేర్కొంటున్నారు. శ్వాసకోశ,చెవి,ముక్కు,గొంతు సమస్యలున్నవారు చలికాలంలో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.నీరు వేడిచేసి వడపోసుకుని తాగాలని,వెచ్చని దుస్తులు,శరీరం పూర్తిగా కవర్ అయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని చెబుతున్నారు. చల్లటి పానీయాలు,ఐస్‌క్రీమ్‌లు తీసుకోవద్దని,గొంతునొప్పి ఉన్న వారు ప్రతిరోజూ రెండుసార్లు వేడి చేసిన నీటిలో కొంచెం ఉప్పు వేసి వాటిని పుక్కిలించి ఉమ్మి వేయాలని,ఇలా ఉదయం సాయంత్రం చేస్తే గొంతు నొప్పి తగ్గే అవకాశముందని పేర్కొంటున్నారు. ఫ్రిజ్‌లో పెట్టిన నీరు తాగొద్దని,వేడి ఆహారం తీసుకోవాలని చెబుతున్నారు.ఇఎన్‌టి సమస్యలున్న ఇతర సమస్యలు ఏమున్నా వైద్యులను సంప్రదించి వారి సలహాలు పాటించాలని సూచిస్తున్నారు.

# పత్తి కొనుగోళ్లలో అవకతవకలకు అవకాశమివ్వొద్దు

**-ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన జాయింట్ కలెక్టర్**

**ప్రజా జ్యోతి ఆర్సీ మధిర**

రైతుల నుండి కొనుగోలు చేసే దాన్యంలో ఎటువంటి అవకతవకలకు అవకాశం ఇవ్వరాదని జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. గురువారంమండల పరిధిలోని దెందుకూరు గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రంను, కనకదుర్గ కాటన్ జిన్నింగ్ మిల్లును ఆయన ఆకస్మిక తనిఖీ చేసి, కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం రైతుల వద్ద పత్తి కొనుగోలు జరగాలని అలాగే సీసీఐ కొనుగోలు కేంద్రంలో పత్తి కొనుగోళ్ల ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వొద్దని అన్నారు. అంతకుముందు మిల్లులో రైతులతో మాట్లాడి ధర, విక్రయ పద్ధతిని అడిగి తెలుసుకున్నారు. మిల్లులో ప్రవేశం మొదలు తేమశాతం పరీక్ష పరిశీలన, తూకం, విక్రయం ధర, రైతుల వేలిముద్రతో కూడిన ఆధార్‌కార్డు అను సంధానం, ఓటీపీ విధానాన్ని కంప్యూటర్‌లో




ప్రత్యక్షంగా పరిశీలించారు. అనంతరం జిన్నింగ్ అధికారుల తో మాట్లాడి రైతులకు ఎన్ని రోజుల్లో డబ్బులు ఖాతాల్లో జమ అవుతున్నాయని అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మధిర తాసిల్దార్ రాళ్ల బండిరాంబాబు మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి వెంకటేశ్వర్లు mpo టీవీఎల్ఎన్ శాస్త్రి జిన్నింగ్ మిల్ నిర్వాహకులు సురేష్ నాగరాజుతదితరులు ఉన్నారు.

# మాలాగా మిగతా ఎవరు నమ్మి మోసపోవద్దు

**-విలేకర్ల సమావేశంలో బాధ్యులు**




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ఖమ్మం నగరంలో గురువారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మోసపోయిన బాధితులు మాట్లాడుతూ మాలాగా మిగతా ఎవరు నమ్మి మోసపోవద్దు అని అన్నారు . ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ డబ్బులు తీసుకొని మోసం చేసిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు . మాకు న్యాయం చేస్తూ మా డబ్బులు మాకు ఇప్పించవలసినదిగా వినిపించుకున్నారు . కొట్టి దిలీప్, తండ్రి వెంకన్న గుర్రాలపాడు , జడ వినయ్ కుమార్ తండ్రి రాజు, గుర్రాలపాడు కొప్పుల మేఘనప్రియ తండ్రి కాలేబు , ఖమ్మం వాస్తవ్యులము తమరికి విన్నవించు కొనునది ఏమనగా శ్రీమతి బి.లీలాబాయి భర్త బి.లక్ష్మణ్ (ఇతను తమ శాకలో కామేపల్లి పోలీస్ స్టేషన్ యందు కానిస్టేబుల్ గా పనిచేయుచున్నాడు . వీరి కుమారుడు కూడా తమ డిపార్ట్మెంటులో రీసెంటుగా పోలీస్ కానిస్టేబుల్ గా సెలక్ట్ అయి ట్రైనింగులో వున్నాడు ) . యస్.బీ.ఐ.టి. కాలేజ్ రోడ్, ఖమ్మం పట్టణ వాస్తవ్యురాలు మమ్ములను, మా లాంటి ఇంకొందరు నిరుద్యోగులను ప్రభుత్వ శాఖలలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నమ్మించి , మా ముగ్గురి నుండి ఒక్కొరి దగ్గర రూ.3,00,000/- (అక్షరాల మూడు లక్షల రూపాయలు) లు చొప్పున మొత్తంగా రూ.9,00,000/-లు నాలుగు నెలల క్రితం తీసుకొన్నారు.వెంటనే ఉద్యోగాలు ఇప్పిస్తామని భార్యాభర్త ఇరువురు కలిసి మమ్ములను నమ్మించి మా నుండి డబ్బులు తీసుకొని యున్నారు . కాని నేటికి నాలుగు నెలలు గడిచినప్పటికి మాకు ఏవిధమైన ఉద్యోగం కల్పించలేదు. వారి ఇంటి చుట్టూ తిప్పించుకుంటూ మాయమాటలు చెపుతూ కాలయాపన చేయుచున్నారు . మేము గట్టిగా కోరగా దొంగ ఆర్డర్ కాగితాలు మాకు ఇచ్చి మోసం చేసియున్నారు . మేమందరము గట్టిగా నిలదీయగా మాకు వారంలో కొంత మొత్తం ఇస్తామని చెప్పియున్నారు కానీ నేటి వరకు ఇచ్చియుండలేదు . కావున దయగల తమరికి విన్నవించుకొనునది , మేము డిగ్రీలు చదువుకొని ఏవిధమై ఉపాది దొరకక , తప్పని సరి పరిస్థితులలో వారి మాయమాటలు నమ్మి, ఉద్యోగాలు వస్తాయన్న ఆశతో , వారు కోరిన డబ్బు చెల్లించినప్పటికి మాకు ఉద్యోగాలు ఇప్పించకుండా , దొంగ ఆర్డర్స్ ఇచ్చి, మా డబ్బులు మాకు తిరిగి ఇవ్వకుండా అన్యాయం చేసిన పైన తెలిపిన శ్రీమతి బీ.లీలాబాయి మరియు అతని భర్తపై కఠిన చర్యలు తీసుకొని , మానుండి వారు తీసుకున్న డబ్బులు మాకు ఇప్పించి న్యాయం చేయగలరని కోరారు . ఈ కార్యక్రమంలో బాధ్యులు కె.కాలేబు , కొప్పుల దిలీప్ కుమార్ , జప వినయ్ కుమార్ పాల్గొన్నారు.

# సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ మృతి

**- కమ్యూనిస్టు పార్టీలకు తీరని లోటు.**

**-సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్**

**పాలేరు నవంబర్28 ప్రజా జ్యోతి**

సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ హఠాత్ మరణం కమ్యూనిస్టు పార్టీలకు తీరనిలోటని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్(రాజు ) గురువారం ఒక ప్రకటనలో తెలిపారు

## ఘనంగా అయ్యప్ప స్వాములఇరుముడులు పాల్గొన్న ఎంఎల్ఏ మట్టా.



సత్తుపల్లి నవంబర్28 ప్రజా జ్యోతి.

పట్టణంలోని రాజీవ్ కాలనీ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో,గురువారం ఇరుముడి ఉండగా ఈ కార్యక్రమానికి సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ హాజరైనారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు పాల్గొని నారు. అనంతరం మాట్లాడుతూ 41 రోజులు దీక్షితో వుండి ,ఈరోజు ఇరుముడులు అయ్యప్ప స్వామికి అందించడం శుభప్రదం అని, స్వామివారి ఆశీస్సులు అందరి పై వుండి అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

## జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో కారేపల్లి విద్యార్థుల ప్రతిభ



కారేపల్లి, నవంబర్ 28,ప్రజా జ్యోతి :

జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ లో సింగరేణి మండల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. గురువారం ఖమ్మం నయాబజార్ కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి చెకుముకి టాలెంట్ టెస్టులో కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు జిల్లాస్థాయి తృతీయ బహుమతిని కైవసం చేసుకున్నారు. పాఠశాలకు చెందిన మాలోత్ చక్రధర్, కల్లేపల్లి లాస్య, వాంకుడోత్ ప్రవళికలు జిల్లా స్థాయి తృతీయ స్థానం సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాపికను బహుకరించారు. స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థుల మండల విద్యాశాఖ అధికారిడి. జయరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, జన విజ్ఞాన వేదిక కన్వీనర్ బాలిన వెంకట్ రెడ్డి తదితరులు అభినందించారు.

## దళకమాండర్ను కోర్టులో వెంటనే హాజరు పరచాలి




కారేపల్లి, నవంబర్ 28, ప్రజాజ్యోతి:

సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి , ఇల్లందు ఏరియా అజ్ఞాత దళ కమాండర్ కామ్రేడ్ పూనెం రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ సింగరేణి మండల కమిటీ కార్యదర్శి వై. ప్రకాష్ డిమాండ్ చేశారు. సింగరేణి మండల కేంద్రంలో గురువారం మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఎల్లాపురం గ్రామంలో ఒక ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న అజ్ఞాత దళ కమాండర్ రమేష్ ను గురువారం ఉదయం పోలీసులు అరెస్టు చేసారన్నారు. అయితే ఆయనకు ఎలాంటి ప్రాణహాని తలపెట్టకుండా వెంటనే కోర్టులో హాజరు పరచాలని ఆయన పేర్కొన్నారు.

## రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలలో ఘనంగా జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు





కారేపల్లి, నవంబర్ 27, ప్రజా జ్యోతి:

సింగరేణి మండలం రేలకాయలపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నంత పాఠశాలలో గురువారం నాడు మహాత్మ జ్యోతిరావు పూలే వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే గొప్ప ఆదర్శవంతుడని, గొప్ప సంఘ సంస్కర్త అని కొనియాడారు. ఆనాటి కాలంలో దేశాన్ని పట్టి పీడిస్తున్న అంటరాని తనాన్ని రూపు మాపిన గొప్ప నాయకుడని అన్నారు. అంటరాని తనం, వెట్టి సాకిరీ , వితంతు వివాహము, మహిళలపై వివక్షత, పురుషుల ఆధిక్యత పై అనేక ఉద్యమాలు చేసి అనేక సంఘ సంస్కరణలు తీసుకొచ్చిన మహానుభావుడు అలాంటి మహానుబావుణ్ణి అందరం గుర్తుచేసుకొని నివాళులు అర్పించడం మన కర్తవ్యం అని అన్నారు. ఈ సందర్భంలో భద్రాచలం ఐటీడీఏ ఆధ్వర్యంలో పంపించిన ఉద్దివకము పుస్తకాలను పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఎం. నాగేశ్వరరావు, డిప్యూటీ వార్డెన్ బి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు డి. బిక్ష, జి. సక్రం, బి వెంకటేష్, ఎం రాంబాబు, డి. తార, సిహెచ్. వెంకటేశ్వర్లు, జీ. వెంకన్న, ఎం. శివ, ఏఎన్ఎం శ్రావణి పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీ మహిళలకు చీరల పంపిణీ




కారేపల్లి, నవంబర్ 28, ప్రజాజ్యోతి:

సింగరేణి మండలం సింగరేణి గ్రామపంచాయతీ బీసీ కాలనీ మహిళలకు గురువారం బి ఆర్ ఎస్ జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ గురువారం నాడు ముఠాలు వారిగా 100 మందిరి మహిళ కుటుంబాల బీసీ కాలనీ మహిళలకు చీరలు కానుకగా అందజేశారు.

ఈ సందర్భంగా షేక్ గౌసుద్దీన్ మహిళలతో మాట్లాడుతూ సింగరేణి గ్రామపంచాయతీలో ఎవరికి ఏ కష్టం వచ్చినా తాను ఆదుకుంటానని భరోసా కల్పించారు.సందర్భంగా 100కుటుంబాలకు చీరలు అందించిన గౌసుద్దీన్ కు ఈ సందర్భంగా మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీలూాల ఖాన్ సద్దాం హుస్సేన్ షేక్ ఫిరోజ్ అబ్దుల్లా వాహెబ్ ముఠామేస్త్రి ఎంకన్న మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వెలమ కుంటను పరిశీలించిన అధికారులు

**- పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి నివేదిక ఇవ్వనున్నట్లు వెల్లడి**

పాలేరు నవంబర్ 28 ప్రజా జ్యోతి



వెలమ కుంట పై వచ్చిన వివాదాలను సత్వరమే పూర్తిస్థాయి విచారణ చేపట్టి నివేదిక అందజేస్తామని ఆర్డిఓ నరసింహారావు అన్నారు గురువారం కూసుమంచి మండల పరిధి నేలపట్ల గ్రామంలోని వెలమ కుంట ఇటీవల కాలంలో వివాదమైన సందర్భంగా ఎస్ ఈ, డిఈ, ఏఈ ల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గతంలో కుంటను ఎలా ఉపయోగించుకున్నారో ఇప్పుడు కూడా అలాగే ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రస్తుతం వివాదమైన కారణంగా కిందిస్థాయి అధికారుల నివేదిక ప్రకారం సమాచారం సేకరించి పూర్తిస్థాయి నివేదిక త్వరలోనే వెల్లడిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో నరసింహారావు తో పాటు ఇరిగేషన్ ఎస్ ఈ మంగళంపూడి వెంకటేశ్వర్లు, డి ఈ రత్నకుమారి, ఏఈలు కోటేశ్వరరావు, శేఖర్, రెవెన్యూ సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## స్పోకెన్ ఇంగ్లీష్ పై దృష్టి సారించండి

**- జడ్పీ సీఈవో... దీక్ష రైనా.**

**-అమ్మ ఆదర్శ పాఠశాలను పరిశీలించిన... జడ్పీ సీ.ఈ.ఓ.**





సత్తుపల్లి నవంబర్28 ప్రజా జ్యోతి.

స్పోకెన్ ఇంగ్లీష్ పై దృష్టి సారించి,పిల్లలకు ఇంగ్లీష్ మంచిగా వచ్చే విధంగా కృషి చేయాలని జెడ్పి సీఈవో దీక్ష రైనా అన్నారు. మండల పరిధిలోని కిష్టారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అమ్మ ఆదర్శ పాఠశాల ను గురువారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా రు.2.15 లక్షలతో నిర్మిస్తున్న టాయిలెట్స్, ఎలక్ట్రిషన్ పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాలలో డిజిటల్ క్లాస్ లను, మిడ్ డే మీల్స్ ను పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజన విషయం లో సంతృప్తి వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజనం కార్మికుల బిల్లులు రావటం లేదని ఆమె దృష్టికి తీసుకుపోగా,కలెక్టర్ కు పంపించి పరిష్కారం చూపిస్తాను అని అన్నారు. పిల్లలతో కలిసి చదువు విషయంపై పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.సి.హెచ్ నాగేశ్వరావు, ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు, ఎంపీవో కృష్ణ, ఏ.ఈ.ఈ శ్రీనివాస్,రమణ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.